
సాక్షి
అనంతపురం

శనివారం । 11 । మే । 2024



చీనీ టన్ను రూ.34 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.34 వేలు పలికాయి.



నీరు- చెట్టు.. దగ్గుపాటి గుట్టు

అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ గత ప్రభుత్వ హయాంలో నీరు చెట్టు పనుల్లో అక్రమాలకు పాల్పడ్డారు. VIIIలో



జిల్లా అంతటా శుక్రవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉక్కపోత, వడగాల్పులు తీవ్రత కొనసాగింది. గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో వడగాల్పులు వీచాయి.




గుత్తిలో ఎమ్మెల్యే వైవీఆర్ ర్యాలీలో కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, (ఇన్‌సెట్) ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి




విడపనకల్లు మండలం హావళిగి రోడ్ షోలో జనసందోహం (ఇన్‌సెట్) అభివాదం చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, విశ్వేశ్వర రెడ్డి




నార్పలలో శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న జనవాహిని (ఇన్‌సెట్) అభివాదం చేస్తున్న అభ్యర్థి వీరా, చిత్రంలో ఆలూరి సాంబశివారెడ్డి

ప్రచార హోరు..
ఫ్యాను జోరు

- కదం తొక్కుతున్న శ్రేణులు
- అభ్యర్థులకు అడుగడుగునా నీరాజనం

సాక్షి, అనంతపురం/ అనంతపురం: ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతుండడంతో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ప్రచార వేగం పెంచారు. శుక్రవారం జిల్లాలో పలు చోట్ల నిర్వహించిన రోడ్ షోలలో శ్రేణులు కదం తొక్కారు. ప్రజల నుంచి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘన స్వాగతం లభించింది.

- అనంతపురం నగరంలోని 2,8,9,10 డివిజన్లలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించిన రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గజమాలలతో సత్కరించారు. జై జగన్, జై అనంత నినాదాలతో మార్మోగించారు.
- గుత్తి పట్టణంలో ఎమ్మెల్యే వైవీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వైఎస్సార్ సీపీ శ్రేణులు కదం తొక్కారు. వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో రాయల్ సర్కిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకూ ప్రాంతం కిటకిటలాడింది.
- కళ్యాణదుర్గం మండలంలోని మల్లిపల్లి, లక్ష్మీపురం, తిమ్మగానిపల్లి, పాలవాయి, మల్లాపురం, కొత్తూరు, కామక్కపల్లి, బోయలపల్లి, దాసంపల్లి, నారాయణపురం, గాజుల పల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య నిర్వహించిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఆయా గ్రామాల్లో రంగయ్యకు ప్రజలు అడుగడుగునా హారతులు పట్టారు.
- బొమ్మనహాళ్ మండలంలోని దేవగిరి, బందూరు గ్రామాల్లో రాయదుర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నిర్వహించిన రోడ్ షోలో ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు నీరాజనం పలికారు. ఎన్ని పార్టీలు, ఎన్ని జెండాలు జతకట్టినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరని ఈ సందర్భంగా 'మెట్టు' స్పష్టం చేశారు.
- విడపనకల్లు మండలంలోని వేల్పుమడుగు, హావళిగి గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి నిర్వహించిన ప్రచారంలో పెద్ద సంఖ్యలో పర్లలు పాల్గొన్నారు. చంద్రబాబు మోసాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని అభ్యర్థులు ప్రజలకు పిలుపునిచ్చారు.
- ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు పిలుపునిచ్చారు. నార్పల మండల కేంద్రంలో ఆయన నిర్వహించిన బహిరంగ సభకు జనం పోటెత్తారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి పాల్గొన్నారు.
- రాప్తాడు నియోజకవర్గంలో సంక్షేమాభివృద్ధిని పరుగులు పెట్టించిన తనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోరారు. రామగిరి మండలం మాదాపురం, నసనకోట గ్రామాల్లో ఆయన నిర్వహించిన ప్రచారంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఎంపీ గోరంట్ల మాధవ్ హాజరయ్యారు.
- తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిర్వహించిన ప్రచారానికి విశేష స్పందన లభించింది.



అనంతపురం నగరంలోని రాణీనగర్‌లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించిన రోడ్ షోలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు

ప్రభంజనమే !

ఎదురొచ్చి స్వాగతం పలుకుతున్నారు.. తమకు జరిగిన మేలు వివరిస్తున్నారు. మీకే మద్దతు అంటూ స్వచ్ఛందంగా ప్రకటిస్తున్నారు. ప్రచార నిమిత్తం గ్రామాల్లోకి వెళ్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఎదురవుతున్న అనుభవాలివీ. ప్రజా స్పందన ద్వారా ఈ సారీ వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని స్పష్టంగా తెలుస్తోంది.

ఎవరి నోట విన్నా అదే మాట..

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల చరిత్ర గతిని సామాజిక కోణంలో సీఎం వైఎస్ జగన్ విప్లవాత్మకంగా తిరగరాశారు. బీసీలంటే వెనుకబడిన కులాలు కాదు.. దేశానికి వెన్నెముకలు అంటూ వారిని ఉన్నత స్థాయికి తెచ్చే తపనతో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేసి వారి గుండెల్లో కొలువయ్యారు. గత ఐదు సంవత్సరాల్లో జరిగిన లబ్ధిని బేరీజు వేసుకుంటూ మేలు చేసిన జగన్ వైపే జనం మొగ్గు చూపుతున్నారు. పల్లెలు, పట్టణాలు, నగరాలు అనే తేడా లేకుండా ఎవరి నోట విన్నా జగన్నినాదమే వినిపిస్తోంది. అందుకే ఇప్పటివరకూ పలు సంస్థలు చేసిన ప్రతి సర్వేలోనూ మళ్లీ 'ఫ్యాన్' ప్రభంజనం ఖాయమని వెల్లడైంది.

గతానికి మించే...

జిల్లాలో పేదలకు గత ఐదు సంవత్సరాల్లో రూ.19,011.14 కోట్లు డీబీటీ పద్ధతిలో నేరుగా వారి ఖాతాల్లో జమయ్యాయి. అవినీతికి తావు లేకుండా, అత్యంత పారదర్శకంగా లబ్ధి చేకూర్చడంతో ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరిగింది. ఈ క్రమంలో గత ఎన్నికలకు మించి జిల్లాలో 'ఫ్యాను' సునామీ సృష్టించనుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 12 శాసనసభ, 2 లోక్‌సభ స్థానాలను వైఎస్సార్ సీపీ తన ఖాతాలో వేసుకుంది. ఈ ఎన్నికల్లోనూ అదే పునరావృతమయ్యే అవకాశాలున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2019 ఎన్నికల్లో 'ఫ్యాన్' సునామీకి సైకిల్ కుదేలైంది. ఈ సారి వైఎస్ జగన్ కొట్టే దెబ్బకు సై'కిల్' పూర్తిగా కనుమరుగు కానున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.



రామగిరి మండలం నసనకోటలో రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నిర్వహించిన రోడ్‌షోకు బ్రహ్మరథం పట్టిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు, (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ప్రకాష్ రెడ్డి



బొమ్మనహాళ్ మండలం దేవగిరిలో రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి రోడ్‌షోకు హాజరైన ప్రజలు



కళ్యాణదుర్గం మండలంలోని నారాయణపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యకు గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

జాగ్రత్తలు పాటించండి

- డీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న డీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి. చిత్రంలో డిప్యూటీ కలెక్టర్ ఆనంద్

అనంతపురం అర్బన్: వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి సూచించారు. ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ సౌకర్యాలు కల్పించనున్నామని స్పష్టం చేశారు. వేసవి తీవ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ కేంద్రాల వద్ద వసతుల కల్పన అంశాలపై డీఆర్‌ఓ శుక్రవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే ఏ ఒక్క ఓటరూ ఎండ తీవ్రత వల్ల ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారన్నారు. ఈ మేరకు జిల్లాలోని 2,236 పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమైన చోట షేడ్ నెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు ఎండలో తిరగకూడదన్నారు. బయటికి వచ్చినప్పుడు తప్పనిసరిగా టోపీ ధరించాలన్నారు. అరగంటకు ఒకసారి నీరు తాగుతూ ఉండాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల తరువాత అత్యవసరమైతేనే బయటికి రావాలని సూచించారు.

పోలింగ్ ప్రశాంతంగా జరగాలి

అనంతపురం అర్బన్: 'సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరగాలి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించాలి. అందరూ సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి' అని పరిశీలకులు మనీష్ సింగ్, అజయ్ నాథ్ ఝ, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్‌కు చివరి 72 గంటల ఏర్పాట్లు, పోలింగ్ ప్రక్రియపై వారు శుక్రవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో రిటర్నింగ్ అధికారులు, డీఎస్పీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్‌కు చివరి 72 గంటలు అత్యంత కీలకమైన సమయమన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్క అధికారి అత్యుత్తమ పనితీరు చూపించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి ప్రక్రియపై దృష్టి సారించాలన్నారు. డీఎస్పీలతో రిటర్నింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క అధికారి తమ అనుభవాలను ఇతర అధికారులతో పంచుకుంటూ సుహృద్భావ వాతావరణంలో పనిచేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. 144 సెక్షన్ అమలు, పోలింగ్ రోజున చేపట్టాల్సిన అంశాలను వివరించారు. రెస్టారెంట్లు, హోటళ్లు, లాడ్జిలు తదితర చోట్లను ట్రాక్ చేయాలని చెప్పారు. మద్యం అక్రమంగా రవాణా కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో మద్యం, నగదు పంపిణీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసులు సమన్వయంతో, సంయమనంతో పనిచేయాలని సూచించారు. అక్రమంగా మద్యం, డబ్బులు తరలిస్తూ పట్టుబడితే తక్షణం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్, రాందాస్ టి.కాలే సూచించారు. అధిక మొత్తంలో బ్యాంకు లావాదేవీలు నిర్వహించే ఖాతాలపై దృష్టి పెట్టాలని, యూపీఐ లావాదేవీలకు సంబంధించి బ్యాంకుల వారీగా వివరాలు అందించాలని చెప్పారు. ఎక్స్‌పెండేచర్ సెన్సిటివ్ నియోజకవర్గాల్లో స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలీసులకు అన్నిరకాల అధికారాలు ఇచ్చారని పోలీసు పరిశీలకులు రవికుమార్ చెప్పారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, డీఎఫ్ఓ వినీత్‌కుమార్, డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, ఏఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, నోడల్ అధికారులు అరుణకుమారి, డాక్టర్ ఈబీ దేవి, సత్యరాజ్, నాగయ్య, ఉమామహేశ్వరమ్మ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, చిత్రంలో ఎస్పీ అమిత్ బర్దర్, పరిశీలకులు

కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తవ్వాలి

పోలింగ్ పూర్తయిన తరువాత ఈవీఎంలు భద్రపరిచేందుకు జేఎన్‌టీయూలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్లలో పనులు 12వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టర్ శుక్రవారం జేఎన్‌టీయూని సందర్శించారు. పనులు యుద్ధప్రాతిపదిన పూర్తి చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌లకు స్టిక్కరింగ్ వేయాలన్నారు. అన్ని చోట్ల డబుల్ లాక్ సిస్టం ఉండాలని చెప్పారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్యారికేడింగ్ త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జేసీ కేతన్‌గార్గ్, డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, ఏఆర్‌ఓ శిరీష, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 144 సెక్షన్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈనెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో శనివారం నుంచి 14వ తేదీ వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలవుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ శుక్రవారం తెలిపారు. హోటళ్లు, ధాబాలు, దుకాణాలు, రెస్టారెంట్లు తదితర వాటి వద్ద ప్రచారం నిర్వహించడం లేదా ఓటర్లను బెదిరించడం, ప్రజలను కూడగట్టడం వంటి కారణాల వల్ల పోలింగ్ రోజున ఆ ముందు రోజు వివాదాలు, ఘర్షణలు, హింస, శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిసర ప్రాంతాల్లో జన సమూహం శాంతి భద్రతల సమస్యలను సృష్టిస్తుందన్నారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973లోని 144 సెక్షన్ కింద అధికారాలను అమలు చేస్తూ ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు నిషేధం అమలులో ఉంటుందన్నారు. చట్ట విరుద్ధంగా సమావేశాలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించడం నిషిద్ధమన్నారు. ఐదుగురి కంటే ఎక్కువగా ఒకచోట ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

'దుర్గం' సభ సూపర్ సక్సెస్

- ప్రభం'జనాన్ని' చూసి కూటమి అభ్యర్థుల బెంబేలు
- ఓటమి భయంతోనే టీడీపీ ప్రలోభాలు
- మేనిఫెస్టో మోసగాడు చంద్రబాబును నమ్మొద్దు
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య



మాట్లాడుతున్న పైలా

తాడిపత్రి: కళ్యాణదుర్గంలో నిర్వహించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభ సూపర్ సక్సెస్ అయిందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. శుక్రవారం తాడిపత్రిలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణదుర్గం సభకు దాదాపు 50 వేల మందికి హాజరయ్యారన్నారు. సభ విజయవంతం కావడంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు బెంబేలెత్తిపోయారన్నారు. ముఖ్యమంత్రి జగనన్న రాకతో ప్రకృతి సైతం కరుణించి, జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయన్నారు. ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని చంద్రబాబు గ్రహించారని, అందుకే డబ్బులతో ఓటర్లను కొనుగోలు చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మేనిఫెస్టో మోసగాడు చంద్రబాబు అని విమర్శించారు. చంద్రబాబును నమ్మితే అధోగతి పాలు కావాల్సిందేనన్నారు. రైతు రుణాల మాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, ప్రతి ఇంటికీ ఉద్యోగం, నిరుద్యోగ భృతి, బీసీ సబ్ ప్లాన్, ఆడబిడ్డ జన్మిస్తే రూ. 25 వేలు బ్యాంకులో డిపాజిట్, అర్హులందరికీ 3 సెంట్ల స్థలం తదితర హామీలతో ప్రజలను నమ్మబలికి 2019లో అధికారం చేపట్టిన చంద్రబాబు.. వాటన్నింటినీ తుంగలో తొక్కారని గుర్తు చేశారు. పోలవరాన్ని కేంద్రం నిర్మిస్తామని చెబితే, కమీషన్ల కోసం తాము నిర్మిస్తామని చెప్పి ప్రాజెక్టును అటకెక్కించారన్నారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదా, రైల్వే జోన్ తదితర విభజన హామీలను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. గతంలో ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఒకే వేదికగా పై హామీలను ఇచ్చి, ఇప్పుడు మరలా సిగ్గు లేకుండా మోసపూరిత మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తుండడం దుర్మార్గమన్నారు. చంద్రబాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్, మా విశ్వాసం నువ్వే జగనన్న' అంటూ వైఎస్సార్ సీపీకి మరో మారు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్,లోకేష్,బాలకృష్ణలు ఘోర ఓటమిని చవిచూడబోతున్నారని పైలా జోస్యం చెప్పారు.

క్లుప్తంగా

జిల్లా యంత్రాంగానికి సహకరించాలి

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో ఎస్పీ అమిత్ బర్దర్, జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే, మీ గ్రామాల్లో ఏ పండుగ జరిగినా తాను, ఎస్పీ వస్తామన్నారు. ఆ గ్రామాల్లో అవసరమైన అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కలెక్టరేట్‌లో లైజనింగ్ సెల్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఏ విషయమైనా సెల్‌కు వచ్చి తెలుసుకోవచ్చన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

అనంతపురం: ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఓటర్లు అసౌకర్యానికి గురి కాకుండా ఉండేలా ఏర్పాట్లున్నాయా లేదా ఆరా తీశారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకున్నారు.

కొల్హాపురి మహాలక్ష్మికి విశేష పూజలు



అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

రొళ్ల: రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు కానుక రూపంలో తీసుకువచ్చిన పట్టువస్త్రాలు వెండి, బంగారు ఆభరణాలతో పాటు పూలతో అలంకరణ చేసి మహా మంగళారతి ఇచ్చారు. అమ్మవారిని కొలిచే గ్రామస్తులతో పాటు కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

నీరు-చెట్టు..'దగ్గుపాటి' గుట్టు

- రాప్తాడు ఎంపీపీగా రూ.కోట్లు కొల్లగొట్టిన దగ్గుపాటి
- నాడు నీరు- చెట్టు పనులు.. ఫారం పాండ్ల పేరుతో భారీగా దోపిడీ
- అప్పటి మంత్రి పరిటాల సునీత అండతో యథేచ్ఛగా అక్రమాలు
- పనులు చేయకుండానే నిధుల స్వాహా
- 2019 తర్వాత అనంతపురం నుంచి మాయమైన దగ్గుపాటి
- టికెట్ కోసం బాబుకు భారీగా ముడుపులిచ్చినట్టు ఆరోపణలు



సాక్షి ప్రతినిధి, అనంతపురం/రాప్తాడు: నీరు-చెట్టు.. ఈ పేరు వింటేనే టీడీపీ అక్రమాలు ఒక్కొక్కటిగా గుర్తు చేసుకుని ప్రజలు ఉలిక్కి పడుతుంటారు. గత ప్రభుత్వంలో తన పార్టీ కార్యకర్తలకు ప్రజాధనాన్ని దోచి పెట్టేందుకు అప్పటి సీఎం చంద్రబాబు తెలివిగా ప్రవేశపెట్టిన పథకమే నీరు-చెట్టు. ఈ పథకాన్ని ఆదాయ వనరుగా చేసుకున్న ఓ ఎంపీపీ తాను కొల్లగొట్టిన రూ. కోట్లతో తాజా ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగారంటే దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఆ ఎంపీపీ ఎవరో కాదు.... అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాదే. 2014-19 మధ్య కాలంలో ఎంపీపీగా ఉన్న ఆయన అప్పటి మంత్రి పరిటాల సునీత అండ చూసుకుని సాగించిన దోపిడీ అంతా.... ఇంతా కాదు. నాడు దోచుకుని దాచుకున్న డబ్బులో కొంత మేర చంద్రబాబుకు ముడుపుగా చెల్లించి అనంతపురం టీడీపీ టికెట్ తెచ్చుకున్నట్లుగా ఆ పార్టీ నాయకులే ఆరోపిస్తున్నారు. తనను వ్యతిరేకించిన స్థానిక నేతలను సైతం డబ్బు వెదజల్లి కొనుగోలు చేసిన తీరు, ఎన్నికల ప్రచారానికి ఆయన పెడుతున్న ఖర్చు ప్రస్తుతం జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది.

ఎంపీపీగా చేసింది శూన్యం

తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అనంతపురం రూపురేఖలే మారుస్తానంటూ దగ్గుపాటి చేస్తున్న వ్యాఖ్యలు సొంత కేడర్‌లోనే నవ్వులు తెప్పిస్తున్నాయి. టీడీపీ హయాంలో రాప్తాడు ఎంపీపీగా ఐదేళ్లు పని చేసినా ఆయన మండల అభివృద్ధికి చేసింది శూన్యం. దగ్గుపాటి భాగస్వామ్యంతోనే మండలంలో దౌర్జన్యాలు, జన్మభూమి కమిటీల పేరుతో విచ్చలవిడిగా దోపిడీ సాగిందని అక్కడి ప్రజలు బాహాటంగానే చెబుతున్నారు.

నీరు-చెట్టులో రూ.కోట్లు లూటీ

దగ్గుపాటి ప్రసాద్ అంటే ఎవరో 2014కు ముందు రాప్తాడు మండలంలో ఎవరికీ తెలియదు. హైదరాబాద్‌లో ఉంటూ వ్యాపారాలు చేసుకునే ఆయన పరిటాల సునీత ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఆ సమయంలోనే ఉడతా భక్తిగా ఆమెకు ఖరీదైన రెండు వాహనాలను దగ్గుపాటి కొనిచ్చినట్లుగా ఆరోపణలున్నాయి. రాప్తాడు మండలంలోని ఎం.బండమీదపల్లి గ్రామ వాసి కావడంతో అక్కడ ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందాడు. టీడీపీకి ఎంపీటీసీ స్థానాలు ఎక్కువగా రావడంతో ఎంపీపీ పదవి దగ్గుపాటి ప్రసాద్ కైవసం అయింది. ఇదే సమయంలో తెలుగు తమ్ముళ్ల ఆర్థిక పరిపుష్టి కోసం నీరు-చెట్టు పథకాన్ని అప్పటి సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టారు. ఇది దగ్గుపాటికి మరింత కలిసొచ్చింది. చెరువుల్లో పూడికతీత పనులు, రైతుల పొలాలకు మట్టి తోలడం, గ్రామాల్లో లింకు రోడ్లు, పొలాలకు వెళ్లే దారులకు మట్టి తోలడం, పాడుబడిన బావులకు మట్టి తోలడం, చెక్ డ్యాంల్లో పూడిక తీత పనులు, చెరువుల్లో ముళ్ల కంపలు తొలగించే పనులు, మొక్కలు నాటడం, చెరువు కట్ట మరమ్మతుల పనులు చేపట్టారు. రాప్తాడు మండల వ్యాప్తంగా 16 గ్రామ పంచాయతీల్లో దాదాపు 12 పెద్ద చెరువులతో పాటు నాలుగైదు కుంటలు, చెక్ డ్యాంల్లో పూడికతీత పనులు చేపట్టారు. ఇవన్నీ దగ్గుపాటి కనుసన్నల్లోనే జరిగాయి. ఈ పనుల కోసం ఐదేళ్లలో రూ.50 కోట్ల వరకు నిధులు వెచ్చించారు. అప్పటి మంత్రి పరిటాల సునీత అండ చూసుకుని పనులు చేసిన చోటునే పదేపదే చూపిస్తూ రూ. కోట్లు కొల్లగొట్టారు. చెరువులో పూడిక తీసిన మట్టిని కూడా అమ్ముకుని ఆ నిధులనూ కాజేశారు.

ఫారం పాండ్ల నిర్మాణాల్లోనూ అవినీతే

టీడీపీ ప్రభుత్వంలో పంట సంజీవని పేరుతో రైతుల పొలాల్లో ఫారంపాండ్లు నిర్మించుకునేందుకు చర్యలు చేపట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో లక్ష ఫారంపాండ్లు నిర్మించాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఒక్కొక్క రైతు పొలంలో ఫారం పాండ్ సైజును బట్టి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు బిల్లులు మంజూరు చేశారు. పథకం ప్రారంభించిన రోజే మరూరు గ్రామంలో దాదాపు 325 మంది రైతులు తమ పొలాల్లో ఫారం పాండ్ గుంతలు తవ్వుకుంటామని ముందుకు వచ్చారు. దీనిని తనకు అనుకూలంగా అప్పటి ఎంపీపీ దగ్గుపాటి మార్చుకున్నారు. ఫారం పాండ్లు తవ్వకుండానే తవ్వినట్లుగా రికార్డులు చూపి రూ. కోట్లలో బిల్లులు చేయించుకున్నారు. దగ్గుపాటి ప్రసాద్ సొంత గ్రామమైన ఎం.బండమీదపల్లిలో ఫారం పాండ్ గుంతలను ఉపాధి కూలీలతో తవ్వించాల్సి ఉండగా.. ఉపాధి పనులు చేసిన చోటే జేసీబీలతో తూతూమంత్రంగా గుంతలు తవ్వించారు. 100కు పైగా ఫారంపాండ్లు నిర్మించినట్లు చూపించారు. నీరు-చెట్టు, ఫారం పాండ్ల పేరుతో ఒక్క రాప్తాడు మండలంలోనే రూ.30 కోట్లకు పైగా దగ్గుపాటి ప్రసాద్ స్వాహా చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై సమగ్ర విచారణ చేపడితే దగ్గుపాటి అక్రమాలు వెలుగు చూస్తాయని రాప్తాడు వాసులు అంటున్నారు.

ప్రభుత్వం మారగానే మాయం

2014-19 మధ్య ఎంపీపీగా ఉంటూ రూ.కోట్లు కొల్లగొట్టిన దగ్గుపాటి... 2019లో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ ఐదేళ్లూ ఆయన ఎక్కడున్నది ఎవరికీ అంతు చిక్కలేదు. రాజకీయాలు చేసే వ్యక్తి అయితే మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండేవారని, కానీ కేవలం డబ్బు కొల్లగొట్టడమే నైజంగా ఉన్న ఆయన ఇలా వచ్చి పని చక్కబెట్టుకుని వెళ్లిపోతాడని టీడీపీ నాయకులే విమర్శిస్తున్నారు.

జయరాంకు వ్యతిరేకంగా ఆలూరు వాసుల ప్రచారం



గుమ్మనూరు అరాచకాలపై చైతన్య పరిచేందుకు వచ్చిన ఆలూరు వాసులు

గుంతకల్లు: టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు వ్యతిరేకంగా గుంతకల్లులో ఆలూరు వాసులు శుక్రవారం ప్రచారం చేపట్టారు. పదేళ్లుగా ఆలూరును ఎలా నాశనం చేసింది, ఎలా దోచేసింది వివరిస్తున్నారు. ఆలూరు నియోజకవర్గానికి చెందిన బత్రి గోవిందు, వీరేష్, విరూపాక్షి, అశోక్‌రెడ్డి, ఇంద్ర తదితరుల ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా మహిళలు, పురుషులు గుంపుగా గుంతకల్లు ప్రధాన రహదారిలోని దుకాణాలను చుట్టేశారు. ప్రస్తుతం ఆలూరులో దోచుకునేందుకు ఏమీ లేకపోవడంతో గుంతకల్లుపై కన్నేసి ఇక్కడకు వచ్చినట్లు ప్రజలను చైతన్య పరిచారు. జయరాంను నమ్మొద్దు... గుమ్మనూరును ఓడించండి.. అంటూ ప్రచారం చేపట్టారు. గుమ్మనూరు జయరాం అరాచకాలు స్వయంగా ఆలూరులో చూశామని, ఆలూరు నియోజకవర్గ ప్రజలకు ఆయన ఉద్ధరించేదేమీ లేదని ఆధారాలతో సహా చూపిస్తూ ప్రచారం కొనసాగించారు. ఆఖరుకి వృద్ధులకు ఇచ్చే పింఛన్లలనూ కమీషన్లు కొట్టేసిన చరిత్ర జయరాందని ధ్వజమెత్తారు. జయరాం దెబ్బకు ఆలూరు నియోజకవర్గం పూర్తి నాశనమైందని ఆయన బారి నుంచి గుంతకల్లును కాపాడుకోవాలంటూ పిలుపునిచ్చారు.

ప్రగతి సాధకుడికా? అభివృద్ధి నిరోధకుడికా?

- తాడిపత్రిలో ఓటు ఎవరికి వేయాలో నిర్ణయించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది
- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రి రూరల్: పోలింగ్‌కు 48గంటల సమయం మాత్రమే ఉన్న ప్రస్తుత తరుణంలో తాడిపత్రి ప్రగతికి బాటలు వేసిన తనకా? లేకపోతే అభివృద్ధిని అడుగడునా అడ్డుకున్న టీడీపీకా? ఎవరికి ఓటు వేయాలో ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మరో ఐదేళ్ల తాడిపత్రి భవిష్యత్తు ఓటర్లపై ఆధారపడి ఉందన్నారు. ఓటు వేసే సమయంలో ఏ మాత్రం పొరపాటు చేసిన దాని ప్రభావం సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, తాడిపత్రి అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. తాడిపత్రిలో అభివృద్ధి, ప్రశాంతతకు పెద్దపీట వేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మాటలు విని ఆ పార్టీకి ఓటు వేస్తే అరాచకాలు, దౌర్జన్యాలు, రౌడీయిజం, మట్కా, పేకాట, అసాంఘిక శక్తులకు ఊతమిస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారే ప్రమాదముందన్నారు. 40 ఏళ్లుగా జేసీ కుటుంబ ఫ్యాక్షన్ రాజకీయాల కారణంగా ఎదురైన పరిస్థితులను తాడిపత్రి ప్రజలు కళ్లారా చూశారన్నారు. జేసీ అరాచకాలకు చరమగీతం పాడుతూ 2019 ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, దీంతో ప్రజలు ఆశించినట్లుగానే తాడిపత్రి ప్రాంతంలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించానన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ అందజేశామన్నారు. ఎలాంటి వివక్ష చూపకుండా ప్రాధాన్యత క్రమంలో ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన కన్యకాపరమేశ్వరీ ఆలయం వద్ద జేసీ కట్టించిన యూరినల్స్‌ను తొలగించి, వారి ఆత్మాభిమాన్ని నిలబెట్టానన్నారు. ఎన్నో ఏళ్లుగా ఏటా డిసెంబర్ నుంచి నెలన్నర పాటు మాలధారులకు అయ్యప్పస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జేసీ అడ్డుకుంటే, ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత పునరుద్ధరించానన్నారు. తాడిపత్రి నియోజకవర్గ ప్రజలు ఫ్యాన్ గుర్తుపై వేసే ప్రతి ఓటూ నేరుగా వైఎస్ జగన్‌కు చేరి అభివృద్ధికి, సంక్షేమానికి బాటలు వేస్తాయన్నారు.

నేటితో ప్రచారానికి తెర

- సాయంత్రం 6 గంటలకు ముగింపు
- 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం విక్రయాల బంద్
- ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం

జిల్లాలో మొత్తం ఓటర్లు	20,18,162
పురుష ఓటర్లు	9,97,792
మహిళా ఓటర్లు	10,20,124
థర్డ్ జెండర్	246

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన పోలింగ్ ఈనెల 13న జరగనుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. శనివారం సాయంత్రం 6 గంటలకు అభ్యర్థుల, రాజకీయ పార్టీల తమ ఎన్నికల ప్రచారాన్ని ముగించాలి. అదే విధంగా శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం విక్రయాలు బంద్ చేయాలి.

ఏర్పాట్లు పూర్తి..

ఎన్నికల ఏర్పాట్లను అధికారులు దాదాపు పూర్తి చేశారు. ఇప్పటికే అవసరమైన సిబ్బందిని జిల్లా ఎన్నికల యంత్రాగం నియమించింది. జిల్లాలోని క్లిష్టమైన (క్రిటికల్) పోలింగ్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేస్తున్నారు. ఇదే క్రమంలో అక్కడి ప్రజలతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణలో పోలింగ్ సజావుగా జరిగేలా ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని సూచిస్తున్నారు.

క్లిష్ట కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్

పోలింగ్ నిర్వహణకు 15,776 మంది అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు. ఇందులో ప్రిసైడింగ్ అధికారులు(పీఓ) 2,472 మంది, సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓ) 2,552 మందిని నియమించారు. ఇక ఇతర పోలింగ్ అధికారులు (ఓపీఓ) 10,208 మందిని వినియోగించనున్నారు. వీరు కాకుండా 544 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించారు. క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన 1,032 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేపట్టనున్నారు. మరో 307 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేపట్టడంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.



ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్ (ఫైల్)

నిబంధనలు పాటించాలి

శనివారం సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ముగించాలి. అదే విధంగా 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం, కల్లు దుకణాలు, బార్లు మూసివేస్తారు. మళ్లీ కౌంటింగ్ రోజైన జూన్ 4వ తేదీ ఉదయం 5 నుంచి జూన్ 5వ తేదీ ఉదయం 5 గంటల వరకు మూసివేయాల్సి ఉంటుంది. ఈ మేరకు మద్యం దుకాణాల యజమానులకు ఆదేశాలిచ్చాం. నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి.

– వి.వినోద్‌కుమార్ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

నియోజకవర్గాలకు చేరిన ఈవీఎంలు

జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో మొత్తం 2,236 కేంద్రాలు ఉన్నాయి. పోలింగ్ కోసం 8,324 బ్యాలెట్ యూనిట్లు (బీయూ), 5,074 కంట్రోల్ (యూనిట్లు), 6,188 వీవీ ప్యాట్ (ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్) సిద్ధంగా ఉంచారు. ఇందులో పార్లమెంట్ నియోజకవర్గానికి 5,037 బ్యాలెట్ యూనిట్లు, 2,687 కంట్రోల్ యూనిట్లు, 3,094 వీవీ ప్యాట్‌లు అందుబాటులో ఉంచారు. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,987 బ్యాలెట్ యూనిట్లు, 2,687 కంట్రోల్ యూనిట్లు, 3,094 వీవీప్యాట్‌లు అందుబాటులో ఉంచారు. వీటి ర్యాండమైజేషన్ పూర్తి చేసి నియోజకవర్గాలకు తరలించడంతో పాటు అక్కడి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు.

నేటి నుంచి 144 సెక్షన్

- పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యం
- ఎస్పీ అమిత్ బర్దర్



అనంతపురం: 'జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు జరిగే అన్ని ప్రాంతాల్లోనూ ప్రశాంత వాతావరణ కల్పించాం. ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి' అని ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 13వ తేదీన జిల్లాలో పోలింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ లొకేషన్ పరిసరాల్లో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటాయన్నారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల పరిధిలోపు ఏ అభ్యర్థినీ అనుమతించబోమన్నారు. అంతేకాక ఒకే పోలింగ్ స్టేషన్ ఉన్న ప్రాంతంలో 2, 3 పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ మొత్తం 200 మీటర్ల పరిధిని పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల కమిషన్ నియామకం చేసిన పరిశీలకులు, ఇతర అధికారులు, పోలీసు అధికారులు మాత్రమే సెల్‌ఫోన్లు ఉపయోగించడానికి 100 మీటర్ల పరిధి వరకు అనుమతి ఉంటుందన్నారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్) కేటాయించిన ప్రదేశంలో ఓ పోలీసు అధికారి పోలింగ్ బూత్ వాకిలి వద్ద లేదా స్టాటిక్ వద్ద ఉంటూ పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తారన్నారు. కంపెనీ కమాండర్లు ఆ ఏరియా మొత్తం తిరిగి ప్రజల్లో ఆత్మస్థైర్యం పెంపొందించే ప్రయత్నం చేస్తారన్నారు. జనరల్ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా రాష్ట్ర పోలీసు అధికారులు నిరోధిస్తారన్నారు. పోలింగ్ బూత్ లోపల, వెలుపల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వారు బాధ్యత వహిస్తారన్నారు. ఒక్కో అభ్యర్థికి కేటాయించిన వాహనంలో ఎన్నికల ఏజెంటు, కార్యకర్తలతో కలిపి మొత్తం డ్రైవర్ సహా ఐదుగురు మాత్రమే ప్రయాణించడానికి అనుమతి ఉంటుందన్నారు. ఓటర్లను తరలించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. అభ్యర్థులు సొంత వాహనాలను సొంత పనులకు మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. ఎన్నికల వ్యవహారాలకు ఆ వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదన్నారు. ఓటరు కాని వారు పోలింగ్ రోజున ఆ గ్రామాల్లో ఉండకూడదన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎవరైనా ఆటంకపరిచినా, ప్రలోభాలకు గురిచేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్

అనంతపురం: జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం కేంద్ర సాయుధ బలగాల సాయంతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలింగ్‌కు మరో రెండు రోజులు మాత్రమే వ్యవధి ఉండడంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. అనంతపురం నగరంలో చేపట్టిన ఫ్లాగ్ మార్చ్‌లో సీఐలు వి.రెడ్డప్ప, క్రాంతికుమార్, ధరణికిషోర్, ఆర్.ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కవాతు చేస్తున్న పోలీసులు

వైభవంగా శ్రీవారి రథోత్సవం

బొమ్మనహాళ్: మండల కేంద్రం బొమ్మనహాళ్‌లో శుక్రవారం సాయంత్రం వేంకటేశ్వరస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో అభిషేకాలు, విశేష అలంకరణలు పెద్ద ఎత్తున జరిగాయి. ఉదయం 10 గంటలకు రథాంగ హోమం, మడుగు రథోత్సవం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ మూర్తిని పల్లకీలో అధిష్ఠింపజేసి ప్రాకారోత్సవం చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను రథంపైకి చేర్చారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ, గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వేలాది భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథాన్ని ఆలయ ప్రాగంణం నుంచి ప్రధాన రహదారి వరకూ లాగారు. రథోత్సవం ఎదుట వివిధ వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు (ఇన్‌సెట్‌లో) రథోత్సవంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తి

క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఉరవకొండలో ప్రచారం చేస్తున్న భువనేశ్వరి

ఉరవకొండ/బెళుగుప్ప: ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి కోరారు. శుక్రవార ఉరవకొండలోని గుంతకల్లు రోడ్డు, గవి మఠం వద్ద ఆమె విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్లోషి క్షావలి, మాజీ ఎంపీపీ చందాచంద్రమ్మ, ఎంపీటీసీ కురుబ లక్ష్మీదేవి, గోపి, ప్రకాష్, శేఖర్, రాంబాబు, నిమ్మల వెంకటరమణ, చిన్నభీమా తదితరులు పాల్గొన్నారు. అలాగే బెళుగుప్ప మండల కేంద్రంలోని బీసీ కాలనీ, లక్ష్మీనగర్, మెయిన్‌బజార్, శీర్పి రోడ్ కాలనీల్లో పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, పార్టీ మహిళా విభాగం సభ్యులతో కలసి విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి ప్రచారం చేశారు. ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పాటిల్ నాగిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

వెంకటాంపల్లి చిన్నతండాలో టీడీపీకి ఎదురుదెబ్బ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లి చిన్నతండాలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం ఉరవకొండ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వెంకటాం పల్లిచిన్నతండాకు చెందిన టీడీపీ నాయకులు ఎం.కృష్ణనాయక్, ఆర్.రామచంద్రనాయక్ తదితరులతోపాటు మరో 30 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి కండువాలు కప్పి, ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గోవిందునాయక్, తిరుమలేష్ నాయక్, వెంకటేష్ నాయ క్, రూప్లనాయక్, ఎర్రిస్వామినాయక్, దాసునాయక్, శీనానాయక్ తదితరులు పాల్గొ న్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



ప్రణయ్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన జల్లిపల్లి టీడీపీ నేతలు

కూడేరు: మండలంలోని జల్లిపల్లికి చెందిన టీడీపీ నేతలు కురుబ ధనుంజయ్య, మిడతల రాజశేఖర్ యువనేత ప్రణయ్ రెడ్డి సమక్షంలో పార్టీలో శుక్రవారం చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, పార్టీ నేతలు సిద్దారెడ్డి, దేవేంద్ర, రామచంద్రారెడ్డి, మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ

ఉరవకొండ: ఉరవకొండలో శనివారం భారీ ర్యాలీ చేయనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ హాజరవుతారన్నారు.

'బలిజ సంఘం టీడీపీకి మద్దతు ప్రకటించలేదు'

గుత్తి: టీడీపీకి మా సంఘం మద్దతు ప్రకటించలేదని శ్రీకృష్ణదేవరాయ గుత్తి మండల బలిజ సంఘం అధ్యక్షుడు బండి సత్య, పట్టణ అధ్యక్షులు శ్రీకరం హరి, మహిళా అధ్యక్షురాలు కందుల హేమలత, నాయకులు శ్రీనివాసులు, కపట్రాళ్ల సురేష్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని బలిజ సంఘం అధ్యక్షుడి ఇంట్లో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం సభ్యులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత గురువారం బలిజ వెల్ఫేర్ సొసైటీ పేరుతో కొందరు బలిజ సంఘం నాయకులు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు మద్దతు ప్రకటించినట్లు వార్తలు చూశామన్నారు. అయితే బలిజ సంఘం సభ్యులు ఏ పార్టీకీ మద్దతు ప్రకటించలేదన్నారు.

వైభవంగా బసవజయంతి



ఉరవకొండ బసవేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ

ఉరవకొండ: స్థానిక పాత గాంధీబజారులోని బసవేశ్వరుడి ఆలయంలో శుక్రవారం బసవ జయంతి వేడుకలు వీరశైవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గవిమఠం ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి బసవేశ్వరుడికి విశేషంగా పూజలు చేశారు. అనంతరం ఎడ్లబండిపై బసవేశ్వరస్వామి చిత్రపటాన్ని ఊరేగించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ప్రగతిపథంలో గుంతకల్లు మున్సిపాలిటీ

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో గుంతకల్లు మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసింది. ఫలితంగా గుంతకల్లు మున్సిపాలిటీ ప్రగతి పథంలో దూసుకుపోయింది. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సహకారంతో గతంలో ఏ శాసన సభ్యుడు చేయని విధంగా పట్టణంలో చిరస్థాయిగా గుర్తిండిపోయే పనులు చేపట్టారు. వైఎస్సార్ జగనన్న కాలనీలు, ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధితోపాటు బ్లడ్ బ్యాంకు, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం, దశాబ్దాల విద్యార్థుల కలగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడం, గుంతకల్లును రెవెన్యూ డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయడం, నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త హంగులు, రోడ్ల నిర్మాణం, విస్తరణతోపాటు డ్రైనేజీలు నిర్మించడం వంటి మౌలిక వసతుల పనులు చేపట్టారు. దీనికి తోడు ఎమ్మెల్యే వె.వెంకటరామిరెడ్డి సొంత నిధులతో వైఎస్సార్, వైవీఆర్ క్యాంటీన్ ద్వారా రూ.6కే భోజన సదుపాయం కల్పించడం, ఉచితంగా రోగులను తరలించడానికి రెండు అంబులెన్సుల ఏర్పాటు, కరోనా సమయంలో ప్రజలను ఆదుకోవడం, సహాయం కోసం వెళ్లిన వారికి చేయూత నివ్వడం వంటి పనులతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

- సీఎం జగన్ చొరవతో రూ.15 కోట్లతో ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి
- బ్లడ్ బ్యాంక్, డయాలియాసిస్ సెంటర్ల ఏర్పాటు
- పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుతో నెరవేరిన విద్యార్థుల కల
- రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు
- కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు



గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం



ప్రభుత్వాస్పత్రిలో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకు

గుంతకల్లు: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్ల పాలన గుంతకల్లు పట్టణ చరిత్రలో నిలిచిపోయేలా సాగింది. పేదలకు అత్యాధునిక వైద్యమే లక్ష్యంగా సీఎం జగన్ దాదాపు రూ.15 కోట్లతో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని అభివృద్ధి పరిచారు. దీంతో కార్పొరేట్ తరహాలో వైద్యం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. గత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాస్పత్రిని పట్టించుకోకపోవడంతో సరైనా వైద్యసేవలు అందక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. దీంతో చిన్న చిన్న జబ్బులకు కూడా రోగులను అనంతపురం, కర్నూలు, బళ్లారి లాంటి నగరాలకు తరలించేవారు. ఈ పరిస్థితిని గుర్తించిన జగనన్న నాడు–నేడు పథకంతో గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రిలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఫలితం నూతన భవన నిర్మాణం , ప్రత్యేక గదులుతోపాటు దాదపు 15 మందిపైగా ప్రత్యేక వైద్యనిపుణులతో ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చారు. కరోనా సమయంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను గుర్తించి దాదాపు 1000 ఎల్‌సీఎం సామర్థ్యం గల ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఒక్కోటి రూ.80 లక్షలతో నాలుగు చోట్ల డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. రూ.26 లక్షలతో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేశారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు చేశారు.

రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు..

గతంలో రెవెన్యూ పరమైన ఏ సమస్యలు వచ్చిన జిల్లా కేంద్రమైన అనంతపురానికి వెళ్లాల్సిన పరిస్థితి. పట్టణ ప్రజల సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే వైవీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో గుంతకల్లులో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసి పట్టణ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపారు.

ఊరుగా మారిన దొనిముక్కల రోడ్డు..

పేదలందరికీ–ఇళ్లు పథకంతో ప్రతి పేదోడి సొంతింటి స్వప్నం నేరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుంది, గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు 6 వేల మందిపైగా లబ్ధిదారులకు పట్టణ శివారులోని దోనిముక్కలరోడ్డులో మంజూరు చేశారు. అంతేకాకుండా ఇళ్లు నిర్మించుకునే స్తోమతలేని వారికి సొంత స్థలాలు ఉన్నవారికి కూడాప్రభుత్వం అండగా నిలవంతో జగనన్న కాలనీలు కొత్త ఉళ్లను తలపించేలా రూపుదిద్దుకున్నాయి.

గుంతకల్లు పట్టణంలో అభివృద్ధి పనులు ..

- మున్సిపాలిటీ పరిధిలోని పాతగుంతకల్లు–దొనిముక్కల రోడ్డు దాదపు 3 కి.మీలు పైగా పూర్తిగా దెబ్బతినడంతో పామిడి, నాగసముద్రం. నెలగొండ, పులగుట్టపల్లి తదితర గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో ఎమ్మెల్యే వైవీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని రూ.4 కోట్లు మంజురు చేయించి యుద్ధప్రతిపాదికన రోడ్డు నిర్మాణం చేపట్టారు. పట్టణంలోని 60 అడుగుల రోడ్డు నుంచి కథలగేరి మీదుగా పాత గుత్తి రోడ్డు వరకు, అదేవిధంగా ధర్మవరం గేట్ నుంచి ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ మీదుగా పోర్టర్‌లైన్ వరకూ, అలాగే ఎడుమ వైపు ఆలూరు రోడ్డు వరకు విస్తీర్ణం పనులను కోట్లాది రూపాలయతో చేపట్టారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో వచ్చి ప్రజా సమస్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలను యుద్ధప్రతిపాదకన చేపట్టి పరిష్కారించారు.
- గుంతకల్లు మున్సిపాలిటీలో శుద్ధ జల ప్లాంటు ఏర్పాటుకు రూ.26 కోట్లు మంజూరు చేయించారు.
- పట్టణ శివారులోని ఆలూరు రోడ్డులోని ముస్లింలకు శ్మశానవాటిక లేకపోవడంతో దాదపు 3 కి.మీలు పైగా మృతదేహాలను మోసుకొచ్చి ఖననం చేసేవారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఎస్ఎస్ ట్యాంకు సమీపంలోని రూ.6 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని ముస్లింలకు అందుబాటులోకి తెచ్చారు.
- 15 కులాలకు కల్యాణ మండపం ఏర్పాటు చేసుకోవడానికి ఒక్కక్కరికి 18 సెంట్లు స్థలం చొప్పన కేటాయించారు.



60 అడుగుల రోడ్డు నుంచి పాత గుత్తి రోడ్డు వరకూ సుందరంగా నిర్మించిన రహదారి

నెరవేరిన విద్యార్థుల కల



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కృషి ఫలితంగా గుంతకల్లు పట్టణ ప్రజలు, విద్యార్థుల మూడు దశాద్దాల కల నేరవేరింది. పట్టణంలోని చైతన్య థియేటర్ సమీపంలోని మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను తాత్కాలికంగా ఏర్పాటు చేసి బోధన, బోధనేతర సిబ్బందిని ఏర్పాటు చేసి అందుబాటులోకి తెచ్చారు. మౌళిక వసతుల కల్పనకు రూ.35 కోట్లు నిధులను మంజూరు చేస్తు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేశారు.



ఆర్డీఓ కార్యాలయ భవనం

మంచి వైద్యం అందుతోంది



గత ప్రభుత్వాలు ఆస్పత్రిని పట్టించుకుపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వందలాది రూపాయలు ఖర్చు చేసుకునే వాళ్లం. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి మంచి రోజులు వచ్చాయి. పట్టణవాసులకు నాణ్యమైన వైద్యం అందుతోంది. ఆస్పత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పించడంతోపాటు వైద్యులను నియమించడం సంతోషంచదగ్గ విషయం.

– కమలమ్మ, గుంతకల్లు

ఎన్నడూలేని విధంగా అభివృద్ధి



గుంతకల్లుకు ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చారు పోయారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగింది. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చాలా వరకూ నేరవేర్చారు. అలాగే పట్టణాభివృద్ధికి దోహదపడే పలు కార్యక్రమాలు చేపట్టారు.

– వాల్మీకి మురళి, గుంతకల్లు

గుంతకల్లు గడ్డ.. వైఎస్సార్‌సీపీ అడ్డా



గుంతకల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



పామిడిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, నైరుతిరెడ్డి

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్/గుత్తి/పామిడి: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో జగనన్న సహకారంతో గుంతకల్లు నియోజకవర్గం చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూయించాను. గుంతకల్లు గడ్డ ..వైఎస్సార్‌సీపీ అడ్డా అని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే వైవీఆర్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ, మండలానికి చెందిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైవీఆర్ మాట్లాడుతూ ప్రశాంతతకు కేరాఫ్‌గా నిలిచిన గుంతకల్లులో టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరామ్, అతని సోదరులు అరాచకాలు సృష్టిస్తామంటే కుదరదన్నారు. అధికారంలోకి రాకముందే అలజడి సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. మీ చిల్లర రాజకీయాలు కొనసాగిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతదూరమైనా వెళ్లేందుకు సిద్ధమన్నారు. ప్రజలు పొరపాటున గుమ్మనూరుకు ఓటేస్తే గల్లీకో బెల్ట్‌షాపు, వీధికో పేకాట క్లబ్‌ను ఏర్పాటు చేసి మన పిల్లల భవిష్యత్తును నాశనం చేయడం ఖాయమన్నారు. ఒక్కో దుకాణదారుడి నుండి రూ.2 వేల చొప్పున గుమ్మనూరు సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ) వసూళ్లకు రంగం సిద్ధం చేసుకున్నారని, వ్యాపారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాల ద్వారా జగనన్న చేసిన మంచిని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి ఓటేయాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్మన్లు మైమూన్, నైరుతిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీ ఆర్.మోహన్, మాజీ చైర్మన్లు గాదిలింగేశ్వరబాబు, రామలింగప్ప, బీసీ సంఘం అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్, పట్టణ, మండల కన్వీనర్లు సుంకప్ప, మోహన్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

జన సంద్రంగా మారిన గుత్తి

గుత్తి పట్టణం శుక్రవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులతో జన సంద్రంగా మారిపోయింది. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ప్రచార రథంలో కూర్చొని అందరికీ అభివాదం చేస్తూ, చేతులు జోడించి నమస్కరిస్తూ ముందుకు సాగారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మున్సిపాలిటీలోని 25 వార్డులకు చెందిన కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి ర్యాలీలో భాగస్వాములయ్యారు.

పామిడిలో వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ

పామిడిలో గుంతకల్లు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, ఆయన కూతురు నైరుతిరెడ్డి శుక్రవారం నిర్వహించిన రోడ్‌షో, భారీ ర్యాలీ పండుగ వాతావరణాన్ని తలపించింది. ర్యాలీలో యువత రామ్‌లఖన్ డ్రమ్స్‌కు చిందేస్తూ ఉర్రూతలూగించారు. బీసీసీ రోడ్డుపై వైఎస్ సర్కిల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి, అంబేడ్కర్ సర్కిల్‌లో అంబేడ్కర్‌కు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశ్వీరందించాలని, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ఎం శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఎమ్మెల్యే వైవీఆర్ కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హత్యారాజకీయాలు పయ్యావుల నైజం



వేల్పుమడుగులో విశ్వేశ్వరరెడ్డికి స్వాగతం పలుకుతున్న వైఎస్సాసీపీ నాయకులు

- మహిళల ఆత్మగౌరవాన్ని పెంచిన జగన్
- ప్రచారంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి,శంకరనారాయణ



మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి,శంకరనారాయణ

విడపనకల్లు: హత్యారాజకీయాలు చేయడం పయ్యావుల కేశవ్ నైజం అని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు శంకరనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని వేల్పుమడుగు, హావళిగి గ్రామాల్లో విశ్వేశ్వరరెడ్డి, మాలగుండ్ల శంకరనాయణ ప్రచారం నిర్వహించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీలేదన్నారు. అలాంటి మోసగాడికి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండని చెప్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. చేసిన అభివృద్ధిని చూసి జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. హంద్రీనీవా నీరు జీబీసీకి తరలించి మిరప రైతులను ఆదుకుంటే అందులో కూడా కేశవ్ నీటి రాజకీయాలు చేస్తాడన్నారు. రైతులు బాగుపడితే కేశవ్‌కు ఇష్టంలేదన్నారు. ఎస్సీ, బీసీ కాలనీల్లోనూ ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విశ్వేశ్వరరెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. అంతకముందు హావళిగిలో జెసిఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎంపీటీసీలు కురుబ కళావతి, రాజమ్మ,సర్పంచు గీతమ్మ, రఘురాం, కురబ రాజశేకర్,మడకశిర,తదితన నాయకులు విశ్వేశ్వరరెడ్డి, శంకర నారాయణకు ఘనస్వాగతం పలికారు. కార్య క్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, నాయకుల జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, బోయ శ్రీరాములు, బోయ పెద్దన్న, శేఖర్, రామాంజనేయులు, అశోక్, నగేష్, సుధాకర్, లాలుస్వామి, ఐయ్యప్పరెడ్డి, ఎర్రెప్ప, దేవేంద్ర, మాజీ వైస్ ఎంపీపీ బోయ ఓబుళేసు, పొట్టి సుంకన్న, నల్ల సుంకన్న, ప్యాపిలి నాగరాజు, రాము, వన్నూరుస్వామి, ఎంపీటీసీలు దాసరి వెంకటేశులు, శివగౌడు, నీలాకంత, చెన్నారెడ్డి, నరేంద్రరెడ్డి, కిషోర్, తిమ్మప్ప, ఆంజనేయులు, భూమా మడకశిర, వరాదారెడ్డి, నాగిరెడ్డి, దేవేంద్ర, విశ్వాస్ రెడ్డి, తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకుడు విశ్వేశ్వరరెడ్డిని గెలిపించండి

- ప్రచారంలో యువనేత వై.ప్రణయ్‌రెడ్డి



గడేహోతూరులో ఓటు అభ్యర్థిస్తున్న ప్రణయ్‌రెడ్డి

వజ్రకరూరు: ప్రజా సేవకుడు, నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి పరితపించే విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని యువనేత ప్రణయ్‌రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ధర్మపురి,గడేహోతూరు, చిన్నహోతూరు, పొట్టిపాడు తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రణయ్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణను గెలిపించాలని ఓటర్లను కోరారు. గడేహోతూరులో ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వేశ్వరరెడ్డి గెలిచిన వెంటనే హంద్రీనీవా కాలువ ద్వారా అన్ని చెరువులకు నీరు అందిస్తారని అన్నారు. చాబాల నుంచి ధర్మపురి మీదుగా విడపనకల్లు వరకు తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి పార్వతి, సర్పంచులు సురేంద్ర, బాల్యం సుంకులమ్మ, మల్లెల జగదీష్, ఎంపీటీసీ నాగలక్ష్మి, ఎంపీపీ రమావత్‌దేవి, మాజీ వైస్ ఎంపీపీ శైలజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, నానాయకులు భరత్‌రెడ్డి, మ హానందరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, అనంత్‌కుమార్, రామిరెడ్డి, బాలురెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఈశ్వరమ్మ, శ్రీనివాసులునాయుడు, హనుమంత నాయుడు, కురువరామాంజి, కిరణ్, తిమ్మారెడ్డి, పరమేష్, అట్టెలహరి, రామలింగ, నాగరాజు, ఓబుళేసు, విజయ్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, రామప్ప, సుభాష్, పూజారి సురేష్, నాగే oద్ర, కిశోర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి ,గోవిందు, రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభ పెట్టడంలో పయ్యావుల దిట్ట

- మాజీ ఎంపీపీ చందాచంద్రమ్మ

ఉరవకొండ: నియోజకవర్గంలో ఓటర్లు ప్రలోభపెట్టడంలో పయ్యావుల కేశవ్ తర్వాతనే ఎవరైనా అని మాజీ ఎంపీపీ చందాచంద్రమ్మ విమర్శించారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తన ఇంట్లో యానిమేటర్లసమావేశం నిర్వహించి, డబ్బులు, ముక్కుపుడకలు పంచుతున్నట్లు ఎమ్మెల్యే కేశవ్ తప్పుడు ఫిర్యాదు చేయడాన్ని ఆమె ఖండించారు. ఆరోగ్యం సరిగాలేకపోవడంతో యానిమేటర్లు కొందరు నన్ను పరామర్శించడానికి వచ్చారని, ఎమ్మెల్యే కేశవ్ డబ్బులు పంచి, ముక్కుపుడకలు ఇచ్చారని ఫిర్యాదు చేసి, బీసీ మహిళ అయిన తన ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేశారన్నారు. టీడీపీ హయాంలో మహిళా సంఘాలను మభ్యపెట్టడం, యానిమేటర్లతో సమావేశాలు నిర్వహించి, వారిని భయభ్రాంతులకు గురి చేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. నేను ఎక్కడైనా ఒక్క పైసా మహిళా సంఘాలకు డబ్బు పంచినట్లు నిరూపించగలరా..? అని సవాల్ విసిరారు. విశ్వేశ్వరరెడ్డిని ధైర్యంగా ఎదుర్కొనే దమ్ము కేశవ్‌కు లేదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ, మార్కెట్ యార్డు చైర్మన్ సుశీలమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఎంపీటీసీ కురుబ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం

గుంతకల్లు: సంక్షేమ పథకాలు, అభివృద్ధి బాటలో రాష్ట్రం నడవాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవడంతోపాటు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని గెలిపించుకుందామని క్రైస్తవులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలూరు రోడ్డులోని పేరుశుద్ధ ప్రార్థనా మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిది దశరథ్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముని, ఫాస్టర్లు ఆర్యోగదాస్, జాషువా, సురేష్‌ఓస్లీ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: మండలంలోని వైటీ చెరువు ఎస్సీకాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం చేశారు. గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన ఎమ్మెల్యే వైవీఆర్‌ను మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మాదిగలు చంద్రబాబుకుఓటుతో బాబుకు బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో–కన్వీనర్ వై.భీమిలింగ కోరారు. శుక్రవారం మండలంలోని అనగానదొడ్డి, మార్నేపల్లి, పెద్దొడ్డి, పి.ఎర్రగుడి గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పక్కీరప్ప, సంపత్, నరశింహ, ఎర్రిస్వామి, సునీల్, ప్రసాద్, ఎర్రన్న పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మండలంలోని కొత్తపేట, లచ్చానుపల్లి, బాచుపల్లి, కరిడికొండ, బసినేపల్లి, బేతాపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌లు గురుమస్తాన్, మజ్జిగ గోపాల్, రమేష్‌బాబు, చిన్న ఆంజనేయులు, నాయకులు కృష్ణమోహన్‌నాయుడు, వెంకటేశ్వరరెడ్డి, హరికృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సురేష్, వై.రామిరెడ్డి పాల్గొన్నారు.

పామిడి: మండలంలోని పాళ్యంతండా, రామగిరి ఎగువ, దిగువ తండాలు, జీఏ కొట్టాల, కోనేపల్లితండా గ్రామాల్లో టీటీడీ సభ్యుడు అశ్వర్థనాయక్ ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. అలాగే జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మండలంలోని వంకరాజుకాలువలో ప్రచారం చేశారు. పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం.కుమార్‌రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.మధుసూదన్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి బీ రమణారెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, రజాక్, మహబూబ్‌భాష, గౌస్, రహీమ్, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని ఇప్పేరులో ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డికి మద్దతుగా ఎంపీటీసీ సభ్యుడు రమేష్ , పార్టీ నేతలు శుక్రవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు తిమ్మారెడ్డి, కేశన్న, క్రిష్టప్ప, ఎర్రప్ప, ధనుంజయ్య, రమాదేవి, లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.